క్లుప్తంగా

శుభాకాంక్షలు



మంత్రి పెద్దిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కొరముట్ల, చిత్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి

రైల్వేకోడూరు : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం తాడేపల్లిగూడెంలో క్యాంప్ ఆఫీస్‌లో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులు, పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, మలిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : వీరబల్లె మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి విరాళం

సిద్దవటం : మండలంలోని బొగ్గిడివారిపల్లె పంచాయతీలోని నిర్మలగిరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి బుధవారం వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి రూ.40వేల విరాళాన్ని నిర్వాహకుడు పెంచలయ్యకు అందజేశారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు సుధా రాయుడు, బత్తల సుధాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నందలూరు (రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 15వ తేది నుండి 25వ తేది వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు ఎంబలూరు నరసింహస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులలో అమ్మవారు ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తారన్నారు. 24న సాయంత్రం సెమీ దర్శనం, గ్రామోత్సవం, రాత్రి రాజరాజేశ్వరీ దేవి అలంకారం, 25న ఉదయం వసంతోత్సవం, రాత్రికి ఊంజల్ సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓబిలిలో జగనన్న ఆరోగ్య సురక్ష

పెనగలూరు : మండలంలోని ఓబిలి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీధర్ రావు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి గ్రామాలలో ఇప్పటికే స్లిప్‌లు అందజేశామన్నారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు.

నివాళి

సిద్దవటం : మండలంలోని పెద్దపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొత్తమద్ది వెంకటసుబ్బయ్య(కె.వి.) భార్య కోమలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప నగర మేయర్ సురేష్‌బాబు, వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డిలు భాకరాపేటలోని కోమలమ్మ ఇంటికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండండి

సంబేపల్లి : దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయచోటి రూరల్ సీఐ తులసీరాం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మండలవ్యాప్తంగా ఉన్న షాపుల యజమానులు, దేవాలయాల కమిటీ సభ్యులు, జీఎంఎస్‌కేలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానస్పద రీతిలో సంచరిస్తున్న వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

పెనగలూరు : మండలంలోని ఆటో డ్రైవర్లకు బుధవారం సాయంత్రం ఎస్ఐ సుబ్బారెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇటీవల ప్రమాదాలు అధికంగా జరుగుతుండటంతో ఆటో డ్రైవర్లకు భద్రత చర్యలను తెలియజేశారు. ఆటోలలో లౌడ్ స్పీకర్లు వాడరాదని, వాహన వేగం తగ్గించాలన్నారు. ఎవరైనా మితిమీరిన వేగంతో ఆటో నడిపినా, అధిక లోడుతో వెళ్లినా అటువంటి వారిపై చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోపెట్టడం సరికాదన్నారు. అటువంటి డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ వైద్యం



చిన్నమండెం : బోనమల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ దృశ్యం



ఓబులవారిపల్లె: బోటీమీదపల్లె గ్రామంలో..

రైల్వేకోడూరు అర్బన్ : అనారోగ్యంతో బాధపడేవారిని గుర్తించి మెరుగైన వైద్యం అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రైల్వేకోడూరు, కె.బుడుగుంటపల్లెలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకే వైద్యులను తీసుకువచ్చి వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్ చంద్రశేఖర్, ప్రభుత్వ వైద్యాధికారి సందీప్, రాజగోపాల్, క్రిష్ణారెడ్డి, శ్రీరామ్ వినోద్, రమణారెడ్డి, రాజారెడ్డి, వలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల పరిధిలోని బోనమల గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు పలువురు ప్రజలకు చికిత్సలు అందజేశారు. 376 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీటీసీ వెంకటప్పనాయుడు, సర్పంచులు లోకేశ్వర్‌రెడ్డి, అఫ్రోజ్‌లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డా.రాధిక, డా.సునీత, డా.సురేష్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వార పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యమని ఎంపీడీఓ విజయారావు పేర్కొన్నారు. బుధవారం బోటిమీదపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయారావు మాట్లాడుతూ గ్రామాలలో ఆరోగ్య సురక్షలో భాగంగా సర్వే నిర్వహించి రోగులను గుర్తించి మెడికల్ క్యాంపు ద్వార స్పెషలిస్టు వైద్యులతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం ఐసీడీఎస్ ద్వార ఏర్పాటు చేసిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

పుల్లంపేట : మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు సానే శేఖర్, మనోజ్ చంద్రలు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వారికి కావాల్సిన వైద్యం, మందులు పొందుతున్నారన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరైనా అనారోగ్యానికి గురైతే జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహకుమార్, ఈఓపీఆర్‌డీ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

13న జిల్లా కలెక్టర్ రాక

ఈనెల 13వ తేదీన పుల్లంపేటలో జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ హాజరుకానున్నట్లు తహసీల్దార్ నరసింహకుమార్ తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు చికిత్స చేయించుకోవాలనుకున్న వారు శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.



గాలివీడు మండలం నూలివీడులో జరిగిన జగనన్న సురక్షలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ

గాలివీడు : రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ గాలి శ్రీనివాసులు, సర్పంచ్ ఉమాపతి రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం గుండ్లచెరువు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ ఉమాప్రభాకర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, సర్పంచ్ రామాంజులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుమూర్తిరెడ్డి, జేఏసీ కన్వీనర్ వెంకటరెడ్డి, బీసీ నాయకులు నాగేశ్వర్, సచివాలయం కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్లు శ్రీరాములు, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

వీరబల్లె (రాయచోటి టౌన్) : ప్రజల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయమని వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి అన్నారు. బుధవారం వీరబల్లె మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు పరుస్తున్నారన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఇప్పటికీ ఉంటే తెలియజేస్తే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ గతంలో ప్రజల తమ కష్టాలు చెప్పేందుకు అధికారుల వద్దకు వెళ్లేవారన్నారు. కానీ నేడు అధికారులే మీ వద్దకు వచ్చి ప్రజల సమస్యలు, సమస్యలు తెలుసుకొని సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని చెప్పారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆర్‌డీఓ రంగాస్వామి, నాయకులు జి.వీరనాగిరెడ్డి, వి.మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ మహేశ్వరెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరి, రూరల్ సీఐ తులశీరాంలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి

ఉపాధి పనులను గుర్తించండి

చిన్నమండెం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, అగ్రికల్చర్, వెటర్నరీ, డీఆర్‌డీఏ, ఉపాధి హామీ పథకం సిబ్బందితో పనుల గుర్తింపుపై శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకంలో 2024–25 సంవత్సరంలో చేపట్టే పనులను అన్ని శాఖల సహకారంతో పనుల గుర్తింపు చేపట్టాలని ఎంపీడీఓ దివ్య చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములునాయక్, వెటర్నరీ డాక్టర్ గణేష్, ఏఓ గీత, ఏపీఓ మాధవి, జేసీ హారూన్‌బాషా, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ దివ్య

కొత్త పనులను గుర్తించాలి

పెనగలూరు : మండలంలో ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులను గుర్తించాలని ఏఓ పద్మభూషన్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 సంవత్సరానికి సంబంధించి కొత్త పనులను గుర్తించాలన్నారు. కూలీలు అడిగిన వెంటనే పనులు కల్పించే విధంగా ఉండాలన్నారు. పలు అంశాలపై ఆయన వివరించారు. ముఖ్యంగా ఏయే పనులను గుర్తించాలన్న విషయంపై ఆయన వివరించారు. కూలీలకు ఇబ్బందులు లేకుండా పనులు ఉండాలన్నారు.

సంక్షేమాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి

రామాపురం : రామరాజ్యంలా జగన్‌పాలన సాగుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హసనాపురం గ్రామ పరిధిలలోని పల్లెల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర ఏళ్లలో మిగిలిపోయే సువర్ణఘటాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు.



వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

దళితోద్ధారకుడు సీఎం జగన్

హరిజనవాడలో ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి. దళిత మహిళలు, ప్రజలు కర్పూరహారతులు పట్టి గజమాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిఫారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దళితుల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితోద్ధారకుడుగా పేరొందారంటూ హరిజనవాడల వాసులు ఆయన ఎదుట హర్షం వ్యక్తం చేశారు.

బీసీలకు పెద్దపీట

బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అని బీసీలంటే వెనుకబడి వర్గాలు కాదని, బీసీలంటే వెన్నెముక అని సీఎం జగన్ నిరూపించారని ఎమ్మెల్యే ఎదుట హసనాపురం గ్రామంలోని బీసీ కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రివర్గం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు.అనంతరం వడ్డెపల్లె, పెదబల్లి వాండ్లపల్లెలో నూతనంగా వేసిన తాగునీటి బోర్లను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. తాగునీటి సమస్య తీరడంపై ఆయా ప్రాంతాల ప్రజల ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, ఎ.నాగభూషన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రామాంజులు, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, ఎంపీటీసీ రాములమ్మ, సూరం వెంకటసుబ్బారెడ్డి, నాయకులు రాజారెడ్డి, చలమారెడ్డి, నాగేంద్రరెడ్డి, కోటేశ్వరనాయుడు, పెంచల్‌రెడ్డి, పాత్రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చింతల ఓబుల్ సుబ్బారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఇరగంరెడ్డి, ఆంజనేయరెడ్డి, బోరు సుబ్బారెడ్డి, చంద్ర, హాజీమ్ బాష, నాగార్జున, రవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోండి

రామాపురం : తపాలా శాఖ అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సౌత్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు కోరారు. మండలంలో బుధవారం జనంలోకి మనం కార్యక్రమం ద్వారా తపాలా శాఖ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తపాలా శాఖలోని చిన్న మొత్తాల పొదుపు, సుకన్య సమృద్ధి యోజన, మహిళా సన్మాన యోజన, గ్రామీణ తపాలా జీవిత బీమా తదితర పథకాలను ప్రజలకు వివరించి చైతన్యవంతులు చేసి తద్వారా ప్రజలకు పోస్టల్ శాఖ ఖాతాలు తెరిపించాలని ఆయన కోరారు. రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ తపాలా శాఖ పథకాలన్నింటిని తాము గ్రామాల ప్రజలకు తెలియజేస్తామని, తద్వారా తపాలా శాఖ అభివృద్ధికి సహకరిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో భారతీయ గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవటాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులందరూ తపాలా శాఖ ఆర్థిక అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు. అనంతరం తపాలాశాఖ పథకాలు అత్యధికంగా చేసిన బ్రాంచ్ పోస్టుమాస్టర్లను పూలమాలలు వేసి దుశ్శాలువాలతో సన్మానించారు. లక్కిరెడ్డిపల్లె పోస్టల్ అసిస్టెంట్ తాటిగుంట్ల మేఘనాథరెడ్డి, సబ్ పోస్ట్ మాస్టర్ గోపీనాయక్, బీటీ పల్లె, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్లు పాల్గొన్నారు.

బాస్ రాష్ట్ర కార్యదర్శిగా తాతయ్య

రాయచోటి అర్బన్ : భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) రాష్ట్ర కార్యదర్శిగా పల్లం తాతయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిటీఎం శివప్రసాద్ తెలిపారు. మూడు దశాబ్దాలుగా కడప – చిత్తూరు జిల్లాల్లో అనేక సామాజిక, హేతువాద ఉద్యమాల్లో పాల్గొన్న అనుభవమున్న తాతయ్యను బాస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించామన్నారు. ఆయనతోపాటు సుండుపల్లె మండలానికి చెందిన కె.రామక్రిష్ణ, సంబేపల్లెకు చెందిన శ్రీనివాసులు, రాయచోటికి చెందిన వలీబాషా, సుండుపల్లె జికె రాచపల్లెకు చెందిన రెడ్డెయ్య రాజులను అన్నమయ్య జిల్లా కమిటీలోకి తీసుకున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలి

రాయచోటి టౌన్ : క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులను జాతీయ స్థాయిలో సత్తా చాటేలా ప్రోత్సహించాలని డీఈఓ శ్రీరాం పురుషోత్తం క్రీడోపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఫయాజ్ ఫంక్షన్ హాల్లో వ్యాయమ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎందరో ఆణిముత్యాలాంటి క్రీడాకారులు ఉన్నారని వారిని ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి క్రీడాకారులను తీర్చిదిద్దే బాధ్యత వ్యాయమ ఉపాధ్యాయులపై ఉందని సూచించారు.



మాట్లాడుతున్న డీఈఓ శ్రీరాం పురుషోత్తం

పీడీల అసోసియేషన్ అన్నమయ్యజిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు, కార్యదర్శి వీరాంజనేయులు, కోశాధికారి భాస్కర్, నరసరాజు, జగదీశ్వరయ్య, రెడ్డెయ్య, లక్ష్మీనారాయణ, వరదరాజు, చక్రపాణి, అంజి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలి

రాయచోటి అర్బన్ : తమ సమస్యల పరిష్కారం కోసం యానిమేటర్లు 2వ రోజైన బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై మానవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.రామాంజులు, యానిమేటర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాణెమ్మ, రెడ్డెప్పలు మాట్లాడుతూ యానిమేటర్లకు ప్రభుత్వం రూ.10వేలు జీతం ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలను పెంచాలని, కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దుచేయాలన్నారు. తొలగించిన వీఓఏలను విధులలోకి తీసుకోవాలన్నారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్‌స్రూ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎఫ్ఆర్ పాలసీని అమలుచేసి 5జి మొబైల్ ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. సచివాలయం సిబ్బంది, వలంటీర్ల ఐడీలతో వీఓఏలను పనిచేయమని చెప్పడం దుర్మార్గమన్నారు.

గురుకులానికి చార్జింగ్ లైట్ల వితరణ

నందలూరు (రాజంపేట) : మండలంలోని ఆడపూరు నందుగల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని ఆరవ తరగతి విద్యార్థినీ భావన తండ్రి హరిప్రసాద్ రూ. 10 వేలు విలువైన చార్జింగ్ లైట్లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ గతవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించామని, అందులో పాఠశాలకు సంబంధించిన కొన్ని సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చామని, దీంతో హరిప్రసాద్ చార్జింగ్ లైట్లు అందజేశారని ఈ సందర్భంగా ఆయనకు వారు ధన్యవాదాలు తెలిపారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

రాయచోటి టౌన్ : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలతా పంకజ్ అన్నారు. బుధవారం రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల 2023–2024 సంవత్సరానికి నూతన విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఏఎస్ హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షుడిగా సీనియర్ అధ్యాపకులు ఎం.మునియా నాయక్, జనరల్ సెక్రటరీగా ఆర్.శ్రీనాథ్, బాలికల విభాగంలో సెక్రటరీగా ఎస్.ఆలియా, కల్చరల్ సెక్రటరీగా ఎం. ఉదయ్‌కుమార్, స్పోర్ట్ సెక్రటరీగా ఎస్. నవాజ్‌లను ఎంపిక చేశారు.



విద్యార్థి సంఘం నాయకులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ హర్షలతా పంకజ్

18న కడపలో సీపీఐ ఆధ్వర్యంలో సదస్సు

రాయచోటి అర్బన్ : కృష్ణాజలాల పునఃపంపిణీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 18న కడపలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా సీపీఐ కార్యదర్శి పి.ఎల్.నరసింహులు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలను రాజకీయంగా వాడుకుని తెలంగాణలో జరిగే ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కేంద్రంలోని బీజేపీ భావిస్తోందని మండిపడ్డారు.

వరిలో సుడిదోమను నివారించుకోండి

రాయచోటి టౌన్ : వరిలో వ్యాప్తి చెందుతున్న సుడిదోమను ముందుగానే పసిగట్టి నివారించుకోవాలని రాయచోటి వ్యవసాయశాఖ అధికారి దివాకర్ రైతులకు సూచించారు. బుధవారం ఆయన రాయచోటి రూరల్ పరిధిలోని శిబ్యాల గ్రామంలో వరి పంటను పరిశీలించారు. పంట కోత దశకు వస్తున్న సమయంలో గోధుమ వర్ణంలో తెల్లమచ్చ, సుడి దోమలు వరి పంటపై దాడి చేస్తున్నాయన్నారు. దీనిని నివారించడానికి రైతులు అడపాదడపా వరి పంట చేలను ఆరబెట్టాలని సూచించారు. అలాగే ఎకరానికి ట్రైఫుమెంజోప్రిం 10శాతం ఎస్‌సీ – 94 ఎంఎల్ లేదా పైమెట్రోజైన్(50% డబ్ల్యూజీ):120 గ్రాములు నీటిలో పిచికారీ చేసుకోవాలన్నారు.

బాలికల చదువుకు చేయూతనివ్వాలి

సంబేపల్లె : ఆడపిల్ల ఇంటికి వెలుగని తల్లిదండ్రులు భావించి వారి చదువులకు చేయూతనివ్వాలని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తలసీరాం కోరారు. సంబేపల్లె మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ తులసీరాం మాట్లాడుతూ బాలికల పట్ల వివక్ష చూపడం నేరమన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంతోపాటు లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు కూడా ముందంజలో ఉండటానికి అన్ని రకాల సమాన అవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం సబ్ ఇన్‌స్పెక్టర్ షరీఫ్ మాట్లాడుతూ ఆడ పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినులు మౌనిక, అమ్మాజీ, దివ్యశ్రీలకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మహిళా పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంబేపల్లె: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ తులసీరాం



లక్కిరెడ్డిపల్లె: బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ వరప్రసాద్

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

లక్కిరెడ్డిపల్లె : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని లక్కిరెడ్డిపల్లె సీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం ఏపీ మోడల స్కూల్‌లో 8, 9, 10వ తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు బాలికల హక్కులు, దిశా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చాలా మంది బాలికలు సెల్‌ఫోన్ పరిచయాలు ద్వారా మోసపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. కష్టపడి బాగా చదివి కుటుంబానికి, పాఠశాల, కళాశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్, నిత్యపూజయ్య, జమ్రుద్ బేగం, నాగయ్య, మహిళా పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో..



చిన్నమండెం: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రమేష్

చిన్నమండెం : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విద్యా వికాసమే ఆదర్శ పాఠశాలల ఆవిర్భావమన్నారు. ఇందుకు తోడు ప్రతి పాఠశాలలో అనుబంధ బాలికల వసతి గృహం ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అంతకుముందు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ పీఓ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన

ఒంటిమిట్ట (సిద్దవటం) : మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉప్పరపల్లె శాఖ ఆధ్వర్యంలో బుధవారం బ్యాంకు లావాదేవీలు ఎలా నిర్వహించాలో ప్రజలకు అవగాహన కల్పించామని బ్యాంకు మేనేజర్ జి. శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫైనాన్సియల్, డిజిటల్ లిటరసీ క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఇక్కడి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, ఏటీఎం వినియోగం, సెక్యూరిటీ యాప్స్ తదితర అంశాలపై మైదుకూరుకు చెందిన అనిత కళా బృందం వారి ద్వారా పాటల రూపంలో వివరించామన్నారు. కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, డ్వాక్రా సీసీ సుబ్బన్న, అంగన్‌వాడీ కార్యకర్త మల్లీశ్వరి, బ్యాంకు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్ఐఏ దాడులను నిరసిస్తూ కరపత్రాల ఆవిష్కరణ

రాయచోటి అర్బన్ : ఎన్ఐఏ దాడులను నిరసిస్తూ బుధవారం సాయంత్రం రాయచోటిలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉపా (యూఏపీఏ) రద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చిత్రపటం వద్ద కార్యక్రమాన్ని జరిపారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ 2న తెలుగు రాష్ట్రాల్లో 52 కేంద్రాల్లో 62 ఇళ్లపై ఎన్ఐఏ దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న వారి గొంతులను నొక్కేందుకు చేస్తున్న చర్యలను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులు యం.రవిశంకర్, నాగా ర్జున, ఆదిరెడ్డి నాయక్, రెడ్డిభాస్కర్, రమణలు పాల్గొన్నారు.